జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 3, ఏప్రిల్, 2026 | 11 పేజీలు



# అక్రమార్కులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ వార్నింగ్..

### పేరు వాడితే తీవ్ర పరిణామాలు

వేములవాడ,ఏప్రిల్,5:ప్రజాజ్యోతి : పైరవీకారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కబ్జాలు ,అక్రమ దందాలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తన పేరును దుర్వినియోగం చేస్తూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ

# ఎనీ టైం మందు ఏటీఎం”...

### గ్రామాల్లో మద్యం మాఫియా ఆగడాలు..!

### కష్టజీవుల జీవితాలు అస్తవ్యస్తం... అధికారులు మౌనం!

వీణవంక, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): వీణవంక మండలం పలు గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు రోజురోజుకీ పెరుగుతూ భయాందోళన కలిగిస్తున్నాయి. ‘ఎనీ టైం మందు ఏటీఎం’లా ఎప్పుడైనా మద్యం అందుబాటులో ఉంచుతూ, క్వార్టర్ బాటిల్‌పై 30 వరకు అదనంగా వసూలు చేస్తూ బ్లాక్ మార్కెట్ దందా జోరుగా కొనసాగుతోంది.ఈ అక్రమ వ్యాపారం కారణంగా కష్టజీవుల సంపాదన మొత్తం మద్యం మీదే ఖర్చవుతోంది. కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటుండగా, గ్రామాల్లో గొడవలు, సామాజిక సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. వెంటనే చర్యలు తీసుకుని అక్రమ మద్యం దందాను అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





2

# జమ్మికుంటలో సామూహిక ఫోక్సో కేసు నమోదు.?

- బాధితురాలి బంధువుల హస్తం ఉందా..?
- 13మంది పై కేసు నమోదు.
- దర్యాప్తులో నిమగ్నమైన పోలీసు శాఖ

జమ్మికుంట, ఏప్రిల్ 5 ( ప్రజాజ్యోతి) : జమ్మికుంట పట్టణంలో సమాజం తలదించుకునే ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 13 ఏళ్ల మైనర్ బాలికను పలువురు వ్యక్తులు పలుమార్లు లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఘటనను బయటపెడితే ప్రాణహాని చేస్తామని బెదిరించినట్లు సమాచారం తెలుస్తోంది. ఈ ఘటనపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణంలో జోరుగా చర్చ సాగుతుంది.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనను హుజురాబాద్ సబ్‌డివిజన్ పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. అసలైన నిందితుల కోసం ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిసింది.



# రైతులు అధైర్య పడవద్దు..

- నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటాం...
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

N
fi

కోనరావుపేట, ఏప్రిల్.05(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి నష్ట పోయిన పంట పొలాలను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి పరిశీలించారు.గ్రామ పరిధిలో రెండు వందల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. చేతికొచ్చిన పంటలు నష్టపోవడం రైతులకు తీవ్ర ఆవేదన కలిగిస్తుందని విప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నష్టపోయిన పంటల వివరాలను సమగ్రంగా సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జగిత్యాల జిల్లా ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి

రాయికల్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) : మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.

2

# అక్రమార్కులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ వార్నింగ్..

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి చర్యలపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా తన పేరు చెప్పుకుని కబ్జాలు,అక్రమ దందాలు,పంచాయతీలు,సెటిల్‌మెంట్లు పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఇటువంటి వ్యక్తుల వల్ల ప్రజలు నష్టపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కూడా పైరవీకారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.ప్రజలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తానని,కానీ ప్రజలను వేధించే వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని గట్టిగా హెచ్చరించారు.ఇకపై ఎవరు తన పేరు చెప్పి అన్యాయాలకు పాల్పడినా వెంటనే ఎంపీ కార్యాలయ సిబ్బందికి సమాచారం అందించాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు.ప్రజల సహకారంతోనే ఇటువంటి అక్రమాలను అరికట్టగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం,అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే స్పందించడం అత్యంత అవసరమని ఆయన పునరుద్ఘాటించారు.

# రైతులు అధైర్య పడవద్దు..

మొదటి పేజీ తరువాయి

గతంలో నష్టపోయిన రైతులకు సరైన పరిహారం అందకపోయినా ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అధికారులు పూర్తిస్థాయిలో పంట నష్టం వివరాలు సేకరించాలని బాధిత రైతులను ప్రభుత్వం తరఫున తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇందులో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా,మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, తహసిల్దార్ వరలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు, అజీమ్ పాషా,కొనరావుపేట సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నరసయ్య యాదవ్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్,మండల పంచాయతీ అధికారి సుష్మ, సర్పంచ్ లు చంద్రశేఖర్,ప్రసాద్,అంజయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నే రాజారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్, నిమ్మల శేఖర్ రెడ్డి,మహేందర్ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గ్రామంలో దశాబ్దాల కల నెరవేరింది

**- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఘనంగా**

**ముస్తాబాద్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి):**

గూడూరు గ్రామంలో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇళ్ల కల ఈరోజు నెరవేరింది. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా గ్రామానికి రాకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల లోపలే 13 ఇళ్లు మంజూరు కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.

ఈ సందర్భంగా గూడూరు గ్రామ సర్పంచ్ చీటీ సునీత , గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకలి బాబు , ఉప సర్పంచ్ ప్రభాకర్ , వార్డ్ మెంబర్లు శ్రీను, లావణ్య, శ్రీలత పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జమ్మికుంటలో సామూహిక ఫోక్సో కేసు నమోదు.?

మొదటి పేజీ తరువాయి

ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో సుమారు 13 మంది అనుమానితులపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది.. ప్రైవేటు పాఠశాలలో మైనర్ బాలికను 2025 ఆగస్టు నుంచి వేదిస్తున్నట్లు సమాచారం.. తమ సమీప బంధువులు ఆ పాఠశాల సిబ్బంది సహకారంతో తీసుకొని వెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఈ విషయాన్ని బయటకు చెబితే చంపేస్తామని బెదిరించి పలుసార్లు ఆ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిసింది. సమీప బంధువులతో పాటు కొంతమంది పాఠశాల సిబ్బంది కూడా ఈ ఘటనలో పాల్గొన్నట్లు తెలుస్తుంది..

**పాఠశాలలో పలువురు టీచర్లపై కేసు నమోదు ? :**

విద్యాబుద్ధులు నేర్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన టీచర్లే సభ్య సమాజం తలదించుకునేలా ఓ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న మహిళ టీచర్లు ఈ అఘాయిత్యానికి చేతులు కలిపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. . మైనర్ బాలికకు నాలుగేళ్ల క్రితం తండ్రిని కోల్పోగా ఒంటరిగా కష్టపడి చదివిస్తున్న తల్లి కి ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం.. అదే పాఠశాలలో పనిచేస్తున్న మహిళ టీచర్స్, ముగ్గురు ఉపాధ్యాయులు మరొక ప్రైవేట్ స్కూలు లో పనిచేసే ఉపాధ్యాయుడు మైనర్ బాలికను వేధించినట్లు తెలుస్తుంది. ఇదే కాక ఈ మైనర్ బాలిక ను సమీప బంధువులు కూడా లైంగికంగా వేధించడం మరొక వైపు జరిగినట్లు తెలుస్తోంది.. సొంత బంధువులు కూడా ఇలా నమ్మిన వాడే గొంతు కోసినట్లుగా మైనర్ బాలిక జీవితంతో ఆడుకుంటూ అఘాయిత్యానికి పాల్పడుతూ లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. ఈ ఘటనతో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మద్దో అర్థం కాని అయోమయంలో తల్లిదండ్రులు పడే అవకాశం ఉంది.

**దర్యాప్తులో నిమగ్నమైన పోలీసు శాఖ :**

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనను హుజురాబాద్ ఏసీపీ మాధవి, పోలీసు శాఖ అత్యంత కీలకమైన కేసుగా దర్యాప్తు చేస్తున్నారు. హుజురాబాద్ డివిజన్ లో మొట్టమొదటిసారి ఇలాంటి కేసు నమోదు కావడం పట్టణంలో కలకలం రేపుతుంది ఆడపిల్లలను కన్నా తల్లిదండ్రులు భయంతో వణికి పోతున్నారు. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారు ఎవరైనా ఎంతటి పలుకుబడి కలిగిన వ్యక్తులైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి వెనకాడకుండా దర్యాప్తు మొదలుపెట్టారు ప్రాథమిక దర్యాప్తులో సుమారు 13 మంది పేర్లు వినిపిస్తున్నాయి.. అందులో నిజమైన నిందితులు ఎవరనే కోణంలో కేసు దర్యాప్తులో చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ సమాజంలో ఒక ఆడపిల్లను ఎక్కడికైనా పంపాలంటే సమీప బంధువైన భయపడాల్సినటువంటి కాలం వచ్చిందని ఆడపిల్లల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సమాజం అభివృద్ధి చెందాల్సింది పోయి మానవ సంబంధాలు, వావి వరుసలు మరిచి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడే వారిని చట్టరీత్యా చర్యలు తీసుకుంటేనే మరికొంతమందికి బుద్ధి వస్తుందని పట్టణ ప్రజలు చర్చిస్తున్నారు.

# సెస్ వ్యవహారంలో కేటీఆర్ రెండు నాల్కల ధోరణి: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి

**ముస్తాబాద్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సెస్ వ్యవహారంలో కేటీఆర్ రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సెస్‌లో జరిగిన అవకతవకలపై కేటీఆర్ ఆదేశాలతోనే ఎంక్వైరీకి సిఫారసు జరిగిందని తెలిపారు. శ్రీరంగ రావ్ కమిటీ కూడా సెస్‌ను ఎన్‌పీడీసీఎల్ లో విలీనం చేయాలని సిఫారసు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అదే విధంగా సెస్‌ను ఎన్‌పీడీసీఎల్‌లో విలీనం చేసిన తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం సరికాదని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనలో సెస్‌లో భారీ అవినీతి, దోపిడీ జరిగిందని ఆరోపిస్తూ, 2006 నుండి 2026 వరకు సెస్ ఎన్నో నష్టాలను చవిచూసిందన్నారు. కేటీఆర్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన కమిటీ కూడా అవకతవకలను నిర్ధారించిందని తెలిపారు. అయితే ఆ విషయాలను దాచిపెట్టి తమ దోపిడీ బయటపడుతుందనే భయంతో బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

సెస్‌లో జరిగిన అవినీతిని కప్పిపుచ్చేందుకు పత్రాలను సైతం కాల్చివేసిన ఘటనలు ఉన్నాయని ఆరోపించారు. సెస్‌ను పాలనా పరంగా నిర్వీర్యం చేసి ఖజానాను లూటీ చేసిన వారు ఇప్పుడు గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.

సెస్‌లో జరిగిన అవినీతిపై గ్రామ సభలు ఏర్పాటు చేసి సంతకాల సేకరణ చేసి ఉన్నతాధికారులకు పంపుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ కూడా ఈ వ్యవహారంపై స్పందించాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, సీనియర్ నాయకులు మామిళ్ళ అంజనేయులు, ఉచ్చిడి బాల్ రెడ్డి, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, మిడిదొడ్డి భాను కుమార్, వెలుముల చంద్రారెడ్డి, బద్దిపడగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత...

**కోనరావుపేట, ఏప్రిల్. 05(ప్రజాజ్యోతి)**



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రవి, గత నెల రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి నిజామాబాద్ కు చెందిన మిత్రులు 41 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన మిత్రులు కలిసి వారికి నగదు సహాయం అందజేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం అందజేయాలని పిలుపునిచ్చారు .అందజేసిన ఆర్థిక సహాయం వల్ల కుటుంబానికి కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ సహాయ కార్యక్రమాన్ని అందజేసిన మిత్రులను గ్రామస్తులు అభినందించారు.

## జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల

**శంకరపట్నం: ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు, స్వతంత్ర సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి చేసిన సేవలు అపారమని అన్నారు. దళితుల సాధికారత, సమానత్వం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారుకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరెపెల్లి ఓదేలు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**చొప్పదండి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):** చొప్పదండి బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వక్తలు మాట్లాడుతూ వివిధ శాఖలలో కేంద్రమంత్రివర్యులుగా సుదీర్ఘంగా 40 సంవత్సరాలు విధులు నిర్వర్తించారని అన్నారు. దేశ అభ్యున్నతిలో ఎంతగానో కృషి చేసినటువంటి వ్యక్తి అని, ఇండో పాక్ యుద్ధ సమయంలో దేశ రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి శత్రుదేశానికి గుణపాఠం నేర్పారని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ సమాజ శ్రేయస్సు పాటుపడుతూ సామాజిక సమానత్వాన్ని పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ హాజరయ్యారు. వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, అలుగొత్తుల సురేష్, గుర్రం సుజిత్ రెడ్డి,



కొత్త గంగారెడ్డి, ముద్దం తిరుపతి, వడ్లూరి శ్యామ్, సంఘం మండల అధ్యక్షుడు కడారి గంగరాజు, రిటైర్డ్ డిఈఓ గొల్లపల్లి మోహన్, ఉపాధ్యాయుడు సముద్రాల అంజయ్య, రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ ఎనగందుల రాజయ్య, కల్లపల్లి రత్నం, మాజీ కౌన్సిలర్ కొత్తూరు మహేష్, బిఆర్ఎస్ నాయకులు మాచర్ల వినయ్, కడారి రాజలింగం, సంబోధి రాజేష్, బిజిలి తిరుపతి, తోడేటి రత్నం, కల్లేపల్లి కనకయ్య ,కొత్తపెల్లి చింటూ, పెద్దేల్లి శ్రీనివాస్, కనకం శ్రీను ,కడారి హరీష్ అనంతుల నరేష్ ,మాచర్ల ప్రదీప్ ,సన్నీ, కోలాపురి ప్రభాకర్, కసిగంటి కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండా ఎగురవేత

**చొప్పదండి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ చొప్పదండిలోని తన నివాసం పై బీజేపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయన తన భార్య హేమతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. “నా కుటుంబం బీజేపీ కుటుంబం” అని పేర్కొంటూ పార్టీ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ దేశంలో జాతీయత, సేవా భావం, సుశాసనం అనే సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్న మహత్తర రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. 1980లో పార్టీ ఆవిర్భవించిందని, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆలోచనల ఆధారంగా పార్టీ బలంగా ఎదిగిందని వివరించారు.

అలాగే నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా పేదల సంక్షేమం, గృహ నిర్మాణం, ఉజ్వల గ్యాస్, ఆయుష్మాన్ ఆరోగ్య సేవలు, రైతుల అభివృద్ధి వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పిలుపునిచ్చారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త తమ ఇంటిపై బీజేపీ జెండాను ఎగురవేయాలని, అలాగే ఏప్రిల్ 6న ప్రతి పోలింగ్ బూత్‌లో బీజేపీ జెండా ఎగురవేయాలని అన్నారు. పార్టీ పట్ల గౌరవం, ఐక్యతను చాటే ఈ కార్యక్రమంలో



ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**వేములవాడ,ఏప్రిల్,5:ప్రజాజ్యోతి** భారత మాజీ ఉప ప్రధాని, నవభారత నిర్మాణ శిల్పి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ అధికారులు మరియు కౌన్సిలర్లతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం భోజ్‌పుర్ జిల్లాలోని చాంద్వా గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ తన అకుంఠిత దీక్షతో భారత రాజకీయాల్లో అగ్రస్థానానికి ఎదిగారని కొనియాడారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ క్యాబినెట్‌లో అతిపిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన దాదాపు 40 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యునిగా అప్రహత సేవలందించి ప్రపంచ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు.

జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో దేశ గమనాన్ని మార్చే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చైర్మన్ వివరించారు. ముఖ్యంగా కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనాల చట్టం మరియు భవిష్య నిధి వంటి విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. అలాగే వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికి దేశం ఆహార ధాన్యాల కోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రక్షణ మంత్రిగా 1971 భారత్-పాక్ యుద్ధ సమయంలో



దేశాన్ని విజయపథంలో నడిపించిన ధీశాలి అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళు లర్పించారు.

# అరవై ప్లస్ లోముప్పైల ఉండాలి అంటే ఆరోగ్య సూత్రాలు..

**వేములవాడ,ఏప్రిల్,5:ప్రజాజ్యోతి**





ఇటీవలే ఓ సర్వేలో తేలిన విషయాలు.. 11% శాతమే 60 దాటుతున్నారు .. 7% శాతం మాత్రమే 65 దాటి 70కి రీచ్ కాగలుగుతున్నారు.. 5% శాతం మాత్రమే 80కి రీచ్ కాగలుగుతున్నారు.. 3% శాతం మాత్రమే 80 దాటగలుగు తున్నారు. అధిక మరణాల సంఖ్య 70-80 మధ్యనే ఉంటోం ది. 50-55 దాటినవారు కూడా ఈ డేటాని గమనించాలి. వర్రీ ఫ్రీ ఌ టెన్షన్ ఫ్రీ లైఫ్ కి ఈసింపుల్ సూత్రాలు పాటించండి సంతోష మే సగంబలం ఎప్పుడు ఆనందం గా ఉండే ప్రయత్నం చేయండి కోపం, ద్వేషం, ఆవేశం, అహం కారం ఈ దుష్టచతుష్టయన్ని వది లేయండి స్వీట్ సాల్ట్ బాగ తగ్గిం చేయండి ఇంటి ఇలవేలుపు, ఇష్ట దైవం పై నమ్మకం పెంచుకోండి కడుపు లో ఎప్పుడ మంచి నీరు ఉండేలా చూసుకోండి. యూరినే షన్ ఐన తరువాత ఓ అరగ్లాసు మంచి నీళ్ళు తాగడం మరువ కండి వ్యాయామం వాకింగ్ సైక్లిం గ్ సమయం క్రమం తప్పకుండా వీటిలో ఒకటి రెండు చేస్తుండండి అరగంట ఒకసారి కదలిక ఉండే లా చూసుకోండి ఈట్ టులివ్ పిండి పదార్థాలు తగ్గించి ప్రొటీన్లు విట మిన్లు ఎక్కువగా తీసుకోండి కాఫీ టీ రోజుకి మూడుసార్లు మిం చకుండా తీసుకోండి అలవాటు ఉంటే మోహాలు వ్యామోహాలు వదిలేయండి ఆరోగ్యం సహకరిం చినంత వరకు సంవత్సరానికి రెండుసార్లు ఊళ్ళకి యాత్రలకి వెళుతుండండి. ఫారిన్ టూర్స్ తగ్గించండి ఎవరినీ విమర్శించ కండి ద్వేషించకండి పిల్లలు పెద్ద వాళ్ళయ్యారు గనుక వారి విష యంలో జోక్యం చేసుకోకండి. అడిగితేనే సలహాలు సూచనలు ఇవ్వండి అందుబాటులో ధ్యాన కేంద్రాలు ఉంటే వెళుతుండండి బిగుసుగా ఉండే బట్టలు వేసుకో కండి. ఉన్నఅభిరుచులను హాబీ లు పెంచుకోండి మెదడుకు పదు ను పెట్టే క్రాస్ వర్డ్ పజిల్స్, సుడో కు, చేస్తుండండి మనసుకు నచ్చి న పుస్తకాలు చూడండి చదవం డి. సపోర్ట్ లేకుండా మెట్లు ఎక్క డం దిగడం చేయవద్దు ఎస్కలేట ర్లు వాడ వద్దు హెల్త్ చెకప్స్ క్రమం తప్ప కుండా చేసుకుంటూ వైద్యు ల సలహాలు పాటిస్తుండండి ఓల్డ్ మెమోరీస్ గుర్తు చేసుకుంటూ మీ వయసువారితో షేర్చేసుకుంటుం డండి ఎప్పుడు పాజిటివ్ దృక్ప థంతోనే ఉండండి

# సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య- నర్సయ్య ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి గ్రామంలో వేద మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ సిద్దిపేట వారు సారంపల్లి గ్రామ బిడ్డ డాక్టర్ బాలుసాని ప్రశాంత్ గౌడ్ సహకారంతో డాక్టర్ ఆదర్శ్ చిల్డ్రన్ స్పెషలిస్ట్,డాక్టర్ శ్రీధర్ జనరల్ ,ల్యాప్రోస్కోపీ సర్జన్ గార్లచే ఉచిత వైద్య శిబిరం. పిల్లలకు మరియు పెద్దలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగానే మందులు పంపిణి చేసిన వైద్యులు. వైద్య శిబిరన్ని నిర్వహించిన వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య - నర్సయ్య,వార్డ్ సభ్యులు సుంకటి రమేష్,రాధ వినయ్,ఎండి.ఖాదర్,బుర్ర భారతవ్వ,దాసరి లలిత,గుండి శారద,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల అంజనేయులు,సుంచుల కుమారస్వామి,గడ్డమీది శ్రీనివాస్,జింక ఆనందం,సుంచుల కిషన్,బాలుసాని రమేష్,బుర్ర శ్రీనివాస్,కోల ఎల్లయ్య,దాసరి ఆంజనేయులు,రాముల బాబు,గుగ్గిళ్ల రాము,అభిషేక్,శరత్,బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు



# మరిమడ్లలో ముంచెత్తిన వడగళ్ల వాన

**కష్టపడి పండించిన పంట**

**కళ్ళముందే ప్రకృతికి నాశనం.**

**నేల రాలిన పంట నష్టం చూసి**

**కన్నీరు పెట్టుకున్న రైతులు...**



కొనరావుపేట, ఏప్రిల్. 05(ప్రజాజ్యోతి)

కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వడగండ్ల వానతో రైతులు ఆశలు నేలమట్టమయ్యాయి పంటలు కోతకు వచ్చి నిలువ దశలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వాన తీవ్ర నష్టాన్ని మిగిల్చింది పొలంలో ఉన్న పంటను నేలరాలి రైతులు పెట్టిన ఖర్చు కూడా తిరిగిరాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా విరుచుకుపడిన అకాల వర్షం, భీకర వడగండ్ల వాన గ్రామంలోని రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బ తీసింది. చేతికొచ్చిన పంట కళ్లముందే రాలిపోతుంటే, ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

గ్రామంలోని సగ్గుపట్ల వసంత, అక్కెనపెల్లి రమేష్, కుమ్మరి అధిబాబు, రాజా మల్లేశం, కుమ్మరి దిలీప్, కుమ్మరి రాజు, బైరీ మల్లేశం, పెద్ద మొండయ్య, అక్కెనపెల్లి మైసయ్య , అక్కెనపెల్లి చంద్రయ్యా, బోల్లం శ్రీనివాస్ ,గోవర్ధన్ వంటి సామాన్య రైతులతో పాటు దాదాపు 90 శాతం మంది రైతుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అప్పులు తెచ్చి, ఎండనక వాననక రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట నేడు రాళ్ల వాన ధాటికి నేలమట్టమైందని అన్నారు. అప్పులు తీరాలన్నా ఈ పంటే మాకు ఆధారం. ఇప్పుడు ఆ దేవుడు మమ్మల్ని రోడ్డున పడేశాడు అంటూ రైతులు ఏడుస్తున్న తీరు చూస్తుంటే అటుగా వెళ్లే బాటసారుల కళ్లు సైతం చెమ్మగిల్లుతున్నాయి. గింజ గింజకూ ప్రాణం పోసి పెంచిన పంట, రాళ్ల వాన రూపంలో వచ్చిన మృత్యువుకు బలైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, కన్నీరు పెడుతున్న తమను ఆదుకోవాలని మరిమడ్ల గ్రామ రైతులు వేడుకుంటున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




తంగళ్ళపల్లి ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)

మండేపల్లి గ్రామంలోహొముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ సర్పంచ్ గాధగోని సాగర్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించారు. లబ్ధిదారులుహొ బండి చంద్రయ్య తండ్రి. మైసయ్య 43,000,బుర్ర లస్మవ్వ భర్త. భూమయ్య 10000, కొంపెల్లి నాగరాజు తండ్రి. లక్ష్మణ్ 18000, సత్తు లచ్చిరెడ్డి తండ్రి. చంద్రయ్య 60,000. కాకర్ల శిరీష భర్త ముద్దాల పరుశురాములు 19000లకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ అనేది పేదలకు వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆసాని మహిపాల్ రెడ్డి,హారిక,భూమావ్వ,ప్రశాంత్, చందు,మునిగేలా రాజు,భూపతి,వార్డ్ సభ్యులు,ఆమరగొండ ప్రభుదాస్,జడల ఆనంద్,మూర్తి,మైపాల్ రెడ్డి,బాలకిషన్ లచ్చిరెడ్డి,గ్రామస్తులు,మండల నాయకులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలను కుటుంబాన్ని పరామర్శించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి

వీణవంక, ఏప్రిల్ 5 ( ప్రజాజ్యోతి )



హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి తండ్రి, వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన కొలను మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. మృతుడి కుటుంబాన్ని పాడి ఉదయానంద్ రెడ్డి పరామర్శించి, కొలను మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుని పెద్ద కుమారుడు కొలను సుభాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొలను మధుసూదన్ రెడ్డి మరణం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలలో వడగండ్ల వాన....

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి. )..



. ఎల్లారెడ్డిపేట మండలం లో శనివారం రాత్రి కురిసిన భారీ వడగండ్ల వాన వలన తిమ్మాపూర్ ,గుండారం ,అల్మాస్పూర్ ,రాజన్నపేట , అక్క పెల్లి అనేక చెట్లు నేలకు జారి రాత్రి విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు వడగండ్ల వాన ద్వారా మామిడి చెట్లు మామిడికాయలు పూర్తిగా నీలమట్టమని వరి పంటకు నష్టం జరిగిందని వరుణ్ నేలపై ఒరగడంతో రైతులకు నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వీర్నపల్లి మండలంలోని శాంతినగర్, గర్జనపల్లి, రంగంపేట, వీర్నపల్లి, మండల కేంద్రంలో ఒక ఇంటి సమయంపములో రేకులు కూలడంతో రెండు వాహనాలకు నష్టం జరిగింది. రైతులను ఆదుకోవాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. వా డగండ్ల వానకు పంట దెబ్బతిన్న వాటికి నష్టపరివారము ఇప్పించాలని రైతుల ఆదుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## సొంతగూటికి చేరిన మాజీ ఎంపీటీసీ వరద బాబు



రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి )

ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆదివారం సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి సమక్షంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించాడు. స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థిగా గెలుపొందిన తరువాత బిఆర్ఎస్ లో కొనసాగి గత సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత మళ్ళీ కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరినట్టుగా పలువురు వ్యాఖ్యానించారు. సేవాలాల్ తండాలో 30 మంది తిమ్మాపూర్ లో 15 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం ఎస్ కే సాహెబ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వంగా గిరిధర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు నమ్మిన కొండ సత్యనారాయణ ,దేవేందర్, రవీందర్ , తదితర నాయకులు పాల్గొన్నారు

## నిందితుడైన కొండపల్లి బుచ్చయ్యను ఈరోజు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

వేములవాడ,ఏప్రిల్,5:ప్రజాజ్యోతి




కేసు వివరాలలోకి వెళితే, 2011 సంవత్సరంలో వేములవాడలో కొండపల్లి జమునను ఆమె భర్త కొండపల్లి బుచ్చయ్య అత్యంత దారుణంగా హత్య చేసిన ఘట నకు సంబంధించి కేసు నమోదు చేయబడింది. అనంతరం విచారణ పూర్తయ్యి నిందితుడికి శిక్షవిధించబడిన ప్పటికీ, కొండపల్లి బుచ్చయ్య చా లా సంవత్సరాలుగా తప్పించుకొ ని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో గౌరవ న్యాయ స్థానం అతనిపై నాన్-బెయిల బుల్ వారెంట్ జారీ చేయగా, పోలీసుల ప్రత్యేక చర్యల ఫలి తంగా ఈరోజు ఎస్పై శ్రీ రామ్మో హన్ కానిస్టేబుళ్లు గోపాల్ మరి యు ఇమ్రాన్ లు కలిసి ప్రజ్ఞాపూర్ వద్ద నింది తుడిని పట్టుకున్నారు. అనంతరం అతనిని కోర్టులో హా జరు పరచగా, న్యాయస్థానం రి మాండ్‌కు తరలించింది. ఈ సందర్భంగా సిఐ శ్రీ వీరప్రసాద్ నిందితుడిని పట్టుకోవడంలో ప్రతి భ చూపిన ఎస్ ఐ సిబ్బందిని అభినందించారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా దొంతరవేన రమేష్ యాదవ్

జమ్మికుంట, ఏప్రిల్05 ( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట మండలంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన బీసీ బిడ్డ దొంతరవేన రమేష్ యాదవ్‌ను భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా నియమించారు. ప్రస్తుతం బీజేపీ ఓబీసీ నాయకుడిగా సేవలందిస్తున్న ఆయన, జమ్మికుంట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై పార్టీ నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో బీజేపీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తన ముఖ్య లక్ష్యమని రమేష్ యాదవ్ స్పష్టం చేశారు.



# ఏప్రిల్ 14 లోగా విగ్రహాలను ఆవిష్కరించండి

**- లేదంటే మేమేంటో చూపిస్తాం**

**- ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించిన దళితబహుజన నాయకులు**



**తిమ్మాపూర్ ఏప్రిల్ 5 ( ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో గత మూడేళ్లక్రితం ఏర్పాటు చేసిన జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకున్న ముసుగులను తొలగించి ఏప్రిల్ 14 లోగా ఆవిష్కరించాలని తిమ్మాపూర్ మండలం లోని దళితబహుజన నాయకులు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం 119 వ జయంతి సందర్భంగా దళిత సంఘాల గౌరవ అధ్యక్షులు కనకం రాములు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాతంగి లక్ష్మణ్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య,బిసి సంఘ నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి లు మాట్లాడుతూ సమాజం లోని అన్నీ వర్గాల మధ్య సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు పోరాడిన బాబు జగ్జీవన్ రాం గొప్ప నాయకుడని కొనియాడారు.మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకున్న ముసుగులను తొలగించకుండా నిర్లక్ష్యం వహించడం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.అట్టి విగ్రహాలకున్న ముసుగులను వెంటనే తొలగించి ఆవిష్కరించకపోతే మండలం లోని దళిత బహుజన నాయకులు, ప్రజల ఆగ్రహాన్ని చూస్తారని హెచ్చరించారు.మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించాలని గత మూడేళు ్లగా చేయని కార్యక్రమాలు లేవని, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ లను కూడా కలిసామని ఆవేదన వ్యక్తం చేసారు.ఆర్టీసీ అధికారుల బేషజాల చర్యలతో విగ్రహాలు నెలకొల్పిన ఆవరణ చెత్తా,చేదారంతో నిండిపోయి ఉన్నప్పటికీ కూడా అటువైపు వెళ్లకుండా కేసులు పెడతామని బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. సహనం కోల్పోయిన రోజున ఏ చట్టం కూడా తమను ఆపలేదని అందుకే దయచేసి వెంటనే విగ్రహాల ఆవిష్కరణ పై సంబందిత అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ స్పష్టమైన ప్రకటన చేయాలని లేదంటే దళిత బహుజన ప్రజల ఆగ్రహాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. వివిధ పార్టీలకు చెందిన దళిత బహుజన నాయకులు,మాజీ సర్పంచ్ ఊపులేటి ఉమారాణి, మాజీ ఎంపిటీసి కవ్వంపల్లి పద్మ,మాతంగి శంకర్,వంతడ్పుల సంపత్,కన్నం లక్ష్మణ్,సంగుపట్ల మల్లేశం,కొయ్యడ మురళి,కొమ్ము సంపత్,బోయిని సంపత్,సముద్రాల లక్ష్మణ్,కన్నం నర్సయ్య,తాళ్లపల్లి సంపత్,ఆకుల శ్రీనివాస్ గౌడ్, సుగుణాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సంబరాలు



**తిమ్మాపూర్ ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తి వ న్మా వ్ా ర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.ఇ.ఇ ఇంజనీరింగ్ ఫైనల్ కనెక్షన్ 2ఖ26 అలాగే సి.ఎస్.డి ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి గారు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ రెండు విభాగాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాడమిక్స్ లో చురుకుదనంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిగత విలక్షణాలను పెంపొందించుకుంటూ ఉద్యోగాలకు ఎంపిక అయ్యేలా విద్యార్థులు అందరూ సాధన చేయాలని సూచించారు.అటు తర్వాత కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శశికాంత్ మాట్లాడుతూ కోర్స్ పూర్తయిన విద్యార్థులు తృతీయ సంవత్సర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని మరియు విజ్ఞానాన్ని మరింత మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఫైనల్ ఇయర్ విద్యార్థులలో వివిధ కంపెనీలో చాలామంది విద్యార్థులు ఎంపికయ్యారని సంతోషం వ్యక్తం చేశారు.చివరగా సి.ఎస్.డి విభాగాధిపతి డాక్టర్ ఎ. శ్రీనివాస్ మరియు ఇ.ఇ.ఇ విభాగాధిపతి పి.ఓదేలు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించినందుకు ప్రశంసించారు. అంతేకాకుండా అతి త్వరలో జరగబోయే పరీక్షలకు సమాయత్తము కావాలని ఇ.ఇ.ఇ అలాగే సి.యస్.డి. విద్యార్థులకు వారు సూచించారు. సి.ఎస్.డి విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కోర్ సిలబస్ కె పరిమితం కాకుండా ప్రపంచంలో ఉన్నటువంటి ఆధునిక అడ్వాన్స్డ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లర్నింగ్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు డేటా సైన్స్ మొదలగు వాటి పట్ల కూడా విజ్ఞానం కలిగి ఉన్నట్లయితే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. ఇ.ఇ.ఇ విభాగాధిపతి పి.ఓదేలు యాదవ్ మాట్లాడుతూ ఏ దేశమైనా విద్యుత్ శక్తి లేకుండా అభివృద్ధి జరగదని,ఏ వస్తువు ఉత్పత్తి చేయాలన్న మానవ మనుగడకు నిత్యజీవిత ఆధారమైనదని, నేటి జీవితానికి సరిపడా విద్యుత్ శక్తి ఉత్పత్తి జరగనట్లయితే ప్రపంచమే అంధకారం అవుతుందని, రాను .ఇ డిపార్ట్మెంట్ కి చాలా ప్రాముఖ్యత ఉంటుందని అందువలన విద్యార్థులు సంపూర్ణమైన విజ్ఞానాన్ని కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.చివరగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆటపాటలతో సందడి చేశారు.ఇట్టి వీడ్కోలు కార్యక్రమంలో కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇన్చార్జి గొంటి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీ అరికట్టేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలి

**చొప్పదండి, ఏప్రిల్ 5 ( ప్రజాజ్యోతి):**

కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని బిఆర్ఎస్ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు భక్తు విజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేద,మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద ఈ ప్రభుత్వానికి అంత ప్రేమెందుకని నిలదీశారు.మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించినప్పుడు లక్షలాది మంది పేద,మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు.వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు.దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని అన్నారు. పేదలు,మధ్య తరగతి ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం కచ్చితంగా వారిని మోసం చేయటమేనని అన్నారు.

ముసాయిదా బిల్లు సిద్ధఎ ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. కార్పొరే ాస్య అజెండా ఉందా చెప్పాలని నిలదీశారు. ఫీజుల దోపిడీ కారణంగా సావ కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ భీమేశ్వర స్వామి దర్శించి ప్రత్యేక పూజలు




**వేములవాడ,ఏప్రిల్,5:ప్రజాజ్యోతి**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ు+చీూణజూ చైర్మన్ ఱ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్ణాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి శ్రీ జి. శ్రావణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం

**- కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ క్లస్టర్ పరిధిలోని సేవాలాల్ తండా గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం రోజు ఉదయం సేవాలాల్ తండా గ్రామ పంచాయతీకి పంచాయతీ పరిధిలో సిసి రోడ్డుకు సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి పూజ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రతి పనిలో వారిని భాగస్వాములు చేయడంతో పాటు అన్ని పథకాలను ప్రవేశపెట్టిందని మహిళలకు ఉచిత బస్సులు అందించడం ద్వారా అవుతుంద ని ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణం మహిళల పేర్లు గృహాలు అందించడం మా ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు సహారా బేగం ,రాజేందర్ ,ఎస్కే గౌస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వంగ గిరిధర్ రెడ్డి, దేవేందర్ ,సత్యనారాయణ, ఇషాక్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఙబాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**ముస్తాబాద్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు, వార్డ్ సభ్యులు చాకలి బాబు, ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు బాబూ జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని, సమాజ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్05 ( ప్రజాజ్యోతి ):**
సమస్త మానవాళి కోసం ఏసుక్రీస్తు ప్రేమ, శాంతి , సత్యమును సమాధానము కలిగి ఉండాలని, సిలువలో మరణించి తిరిగి మూడవరోజు పునరుద్దానుడిగా నిలిచాడని, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు, ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గేతెమనే ప్రార్థన మందిరంలో క్రైస్తవ సహోదరి, సహోదరులతో ఈస్టర్ పండగ సెలబ్రేషన్ను పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... సమస్త మానవాళి కోసం ఈ లోకానికి వచ్చి గుడ్ ఫ్రైడే పర్వదినాన సిలువలో మృతి నోశీది తిరిగి ఆదివారము ఉదయం పునర్ధానుడిగా ఏసుక్రీస్తు జీవము గల దేవునిగా లేచాడని, క్రైస్తవ సహోదరి సహోదరులు ఈస్టర్ పండగ ను ఘనంగా నిర్వహించుకున్నారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్, సింగిల్ విండో చైర్మన్ పొన్నగంటి సంపత్, కౌన్సిలర్ కొలుగూరి సురేష్, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పిడుగు భాగ్య తోపాటు క్రైస్తవ సహోదరి సహోదరులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా బొడిగే సాయికృష్ణ ఎన్నిక



**చొప్పదండి,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలో గౌడ యువజన సంఘానికి ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్షులుగా బొడిగే సాయికృష్ణ ఎన్నికయ్యారు.ఈ మేరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో సాయికృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్. కూనారం. గ్రామాల్లో. జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో. కూనారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో .బాబు జగ్జీవన్ రామ్1 19వ .జన్మదిన వేడుకలను ఆదివారం రోజున. ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ మాజీ జెడ్పిటిసి లంక స దయ్య. మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్. నూనేటి సంపత్ కుమార్. మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి.సర్పంచులు బంగారు రమేష్.మంథని రాజయ్య .వివిధ గ్రామాల సర్పంచులు .ఉప సర్పంచ్ లు. అంబేద్కర్ సంఘం నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కొనరావుపేటలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**కోనరావుపేట, ఏప్రిల్. 05(ప్రజాజ్యోతి)**
కోనరావుపేట మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషిచేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. భారతదేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడు అని కొనియాడారు. సామాజిక సమానత్వం న్యాయం మరియు అవకాశాల కోసం ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, సర్పంచ్ మల్యాల స్వామి, మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు బొల్లె బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజయ్య, సురేష్ ,ముత్యం రాజు , దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి;**
భారత మాజీ ఉప ప్రధాన మంత్రి దీుఎబ జీుస్త్రయఅఋుఅ ఘఎ 119వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా అనుసూచిత కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు విజయరమణ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం దేశానికి చేసిన సేవలు అపారమని, అనుసూచిత కులాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
అనంతరం జయంతి సందర్భంగా శుభాకాంక్షలతో శాసనసభ్యులు విజయరమణ రావు మిఠాయిని కోసి పాల్గొన్న వారితో ఆనందం పంచుకున్నారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురపాలక సంస్థ అధ్యక్షుడు, పట్టణ ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి



పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ – 05 ప్రజా జ్యోతి;
మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు, తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,
జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అదనపు కలెక్టర్ కోనియాడారు. చిన్న తనం నుంచే అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారని, అతి చిన్న వయస్సులో కేంద్ర మంత్రి గా పని చేశారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని జైళ్ళు జీవితాన్ని గడిపారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు.
జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత బాబు జగ్జీవన్ రాం : దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**
భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావ్119వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, హరిత విప్లవానికి మార్గదర్శకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రాం సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ఆయన చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శమని అన్నారు.



అనంతరం ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో అణగారిన వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడంలో బాబు జగ్జీవన్ రాం పాత్ర అపారమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ పెన్నం రవీందర్ సుజాత, మాజీ కౌన్సిలర్ పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, రేవెల్లి స్వామి, నాయకులు లవన్, జుబీర్, మనోజ్, సీనియర్ నాయకులు కాశి పాక వాసు, పల్లె మధు, బాలసాని శీను, డిసి శ్రీనివాస్, వీరేశం, స్వామి వివేక్ పటేల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**- బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ**

**కొనరావుపేట, ఏప్రిల్. 05(ప్రజాజ్యోతి)**
కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన వడగళ్ల వర్షానికి నేల రాలిన పంటలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో పెట్టుబడులు పెట్టి అప్పులు తెచ్చి పండించిన పంట కళ్ళముందే రాలిపోతుంటే రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారని రాళ్ల వాన దాటికి ధాన్యం గింజలు రాలిపోవడమే కాకుండా పంట చేనంతా నీలమట్టమైనదనీ అన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి యుద్ధ ప్రతిపాదికన సర్వే చేసి నష్టపోయిన రైతులను గుర్తించాలని కోరారు. రైతు కన్నీరు పెడితే రాజ్యానికే క్షేమం కాదని చెమటలు చిందించి దేశానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అన్నారు నష్టపోయిన రైతన్నలకు న్యాయం జరిగేంత వరకు రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు.



కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, ఉపాధ్యక్షులు చీకటి మధు,అజ్మీర తండా సర్పంచ్ జయరాం,ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్,నాయకులు మోతుకు మోహన్,జింక వెంకటి,పని మల్లేశం,నాయకులు కుమ్మరి దిలీప్, మాట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**ముస్తాబాద్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన వారు ఆయన దేశ స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలను స్మరించుకున్నారు. దళితులు, కార్మికులు మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రజల్లో నెలకొల్పేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ సెక్రెటరీ, పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఇన్‌చార్జ్ ఈవో బాధ్యతలు స్వీకారం

**వేములవాడ, ఏప్రిల్,5:ప్రజాజ్యోతి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి 13 రోజుల సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో శ్రీ అంజనా రెడ్డి నీ ఇన్‌చార్జ్ ఈవోగా నియమిస్తూ ఎండోమెంట్స్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్‌చార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆలయానికి చేరుకున్న అనంతరం అంజనా రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మరియు వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.

అనంతరం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రావణ్ కుమార్ , శేషవస్త్రం మరియు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఈవో చాంబర్‌లో అంజనా రెడ్డి ఇన్‌చార్జ్ ఈవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు మరియు వేద పండితులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బాపు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి**
)ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ ఆవరణలో స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు చూసిన సేవలను కృషి చేసుకున్నాను ఎల్లారెడ్డిపేట గొల్లపల్లి తిమ్మాపూర్ రాజన్నపేట గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు పాలకవర్గ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు

## జగ్జీవన్ రామ్ దేశానికి విశేష సేవలు అందించారు

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ,ఏప్రిల్,5:ప్రజాజ్యోతి**
జగ్జీవన్ రామ్ దేశానికి విశేష సేవలు అందించారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆదివారం జగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మన స్వయంపాలనలో దేశ ప్రగతిలో పాలుపంచుకున్నారనీ,వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని కాంక్షిస్తుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం అందరికి అందేలా కొట్లాడిన వ్యక్తి బాబు జగ్ జీవన్ రామ్ అని,దేశ రక్షణ,కార్మిక,వ్యవసాయ రంగంలో,తొలి ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు..

## ఆర్థిక సాయం అందించిన సర్పంచ్.

**శంకరపట్నం:ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో గద్దపాక గ్రామంలో మాజీ కారోబార్ ముశశీ రాజేశ్వర్ గారి తల్లి కీర్తిశేషులు, లచ్చమ్మ గార్లు స్వర్గస్తులైనందున వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ కొయ్యడ పరుశరాములు మరియు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తనవంతు ఆసరాగా 2000 రూపాయలు ఆర్థిక సాయం అందించి మరియు 50 కిలో బియ్యం అందించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ జంగా జయపాల్ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## అపర భద్రాద్రిలో ఎమ్మెల్యే గండ్ర దర్శనం



**ఇల్లందకుంట, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):**
అపర భద్రాద్రిగా ఖ్యాతిగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. దేవస్థాన ప్రాంగణం భక్తజన సందోహంతో కిటకిటలాడగా, వేడుకల వాతావరణం నెలకొంది.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం చేసి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, పూర్వకాలం నుంచి విశేష ఖ్యాతి పొందిన ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ సీతారామచంద్రస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా కొనసాగడం పట్ల ఆలయ నిర్వాహకులను అభినందించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్ స్వరన్ రెడ్డి, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, రాజేందర్, నారాయణ్ రెడ్డి, గోపాల్, కిషన్, శ్రీనివాస్, మల్లేష్, రామ్ రెడ్డి, నగేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, కిరణ్, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్, అభి తదితరులు పాల్గొన్నాం

## పని చేయని యంత్రాలకు రూ.కోట్లలో ఖర్చు

- "స్క్రాప్ పాలసీ"నా, "కమిషన్ పాలసీ"నా?
- లక్షల్లో స్పేర్ పార్ట్స్ కొనుగోళ్ళు
- చివరికి స్క్రాప్‌కు బదలాయింపు...



**రామగిరి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :**
సెంటీనరీ కాలనీలోని సింగరేణి సంస్థ ఆర్జీ-3 పరిధిలో ఓసిపి-2లో జరుగుతున్న వ్యవహారం చూస్తే, ఇది గనుల పనితీరా లేక గణాంకాల మాయాజాలమా అన్న సందేహం కలుగుతోందనీ బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మోల్మూరి శ్రీనివాస్ ఆరోపించారు. నాలుగు నుంచి ఐదు సంవత్సరాలుగా క్రషర్స్, స్ప్రెడర్స్ యంత్రాలు మూలనపడి ధూళి తినేస్తుంటే, వాటి కోసం మాత్రం కోట్ల రూపాయల స్పేర్ పార్ట్స్ కొనుగోలు చేయడంపై ఆయన స్పందిస్తూ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. సుమారు రూ.6 నుంచి 7 కోట్ల విలువైన సామాగ్రి స్టోర్స్‌లో "అలంకరణ"గా నిల్వ ఉండటం, యంత్రాలు మాత్రం కదలకుండా ఉండటం చూస్తే "పని లేకపోయినా ఖర్చు ఉండాలి" అనే కొత్త సిద్ధాంతం అమల్లో ఉందా? అని ప్రశ్నలు లేవనెత్తారు. ఇప్పటికే సింగరేణిలో కొత్త టెక్నాలజీ ఐన సైజర్ ద్వారా బొగ్గు సరఫరా జరుగుతుండగా, పాత యంత్రాలు పనికిరావని అందరికీ తెలిసినప్పటికీ వాటి కోసం స్పేర్ పార్ట్స్ కొనుగోలు చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటన్నది పెద్ద మిస్టరీగా మారిందనీ, "ముందు కొనండి... తర్వాత స్క్రాప్ చేయండి" అన్న విధానం అధికారికంగా ఎక్కడైనా ఉందా? లేక ఇది కేవలం కొందరి కమిషన్ లాజిక్ మాత్రమేనా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయనీ పేర్కొన్నారు. ఇప్పుడు ఆ యంత్రాలను స్క్రాప్ కింద మార్చేందుకు సిద్ధమవుతున్నారన్న సమాచారం ఇంకా ఆశ్చర్యకరమైన విషయమన్నారు. వాడకంలో లేని యంత్రాలకు స్పేర్ పార్ట్స్ కొనుగోలు చేసి, ఆ తర్వాత వాటిని స్క్రాప్ కు చేరవేయడం అనేది నిధులను నేరుగా గాలిలో కలిపేసీనట్టే కాదా? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎం స్థాయి నుంచి డైరెక్టర్ స్థాయి వరకు ఈ వ్యవహారం తెలిసి కూడా మౌనం వహించడం, పర్చేస్ విభాగం పాత్రపై అనుమానాలను మరింత బలపరుస్తోందనీ దుయ్యబట్టారు. ఇది సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే ఘటన మాత్రమే కాకుండా, కార్మికుల కష్టార్జిత ధనాన్ని దుర్వినియోగం చేసిన స్పష్టమైన ఉదాహరణ అని మండిపడ్డారు. వెంటనే సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మొత్తం వ్యవహారంపై పూర్తి నివేదికను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. లేదంటే "పని లేని యంత్రాలు -- పని చేసే బిల్లులు" అనే కొత్త సంస్కృతి సింగరేణిలో స్థిరపడే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు



**గంభీరావుపేట ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలను ఆదివారం రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆనాటి స్వాతంత్ర అనంతరం తొలి ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, కార్మిక, ఉపాధిశాఖ మంత్రిగా పనిచేస్తూ అన్ని శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ అట్టడుగున నివసిస్తున్న తాడిత ,పీడత, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకోసం పాటుపడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి , గ్రామపంచాయతీ ఈవో వినీల్ రెడ్డి అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్ మాజీ గ్రామ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య వార్డ్ సభ్యులు ఎగదండి స్వామి గ్యార దేవరాజ్ దేవసాని కృష్ణ, నేతి కుంట వరలక్ష్మి, నాయకులు శనిగారపు నరేష్ వర్మ ఇరిగిసందీప్ లక్కం నాంపల్లి గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ దేశెట్టి శిల్ప గ్రామపంచాయతీ అటెండర్ గౌస్ ఉద్దీన్ పంతుల వారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మంథని, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**
స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్ అధ్యక్షతన మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు.
తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలి శ్రీనివాస్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, మాజీ యూత్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, గోపాల్ పూర్ గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రు రాయమల్లు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. భారతదేశ మొట్ట మొదటి కార్మిక మంత్రిగా, సుదీర్ఘకాలం కేంద్ర కేబినెట్ మంత్రిగా 30 ఏళ్లకు పైగా చేశారన్నారు.
బాబు జగ్జీవన్ రామ్ 1908-1986 ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## సంపత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**రామగిరి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలం సెంటీనరీ కాలనీకి చెందిన సంఘమిత్ర సూపర్ మార్కెట్ యజమాని గట్ల సంపత్ రెడ్డి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం ఎలిగేడు మండలం బురామియాపేట్ గ్రామంలో పరామర్శించారు. సంపత్ రెడ్డి కుమారుడు గట్ల శ్రీచరణ్ రెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవ్వడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో ఘటన వివరాలు తెలుసుకున్న పుట్ట మధూకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం చరణ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వర్తకసంఘం బాధ్యులు ఆకుల నారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, దొడ్ల మల్లిఖార్జున్, వేముల రాజు, జిల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌డఆర్ సైట్‌లో వీధి దీపాల ఏర్పాటు



**రామగిరి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :**
మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్ ప్రాంతంలోని ఐకేపీ ఆర్‌డఆర్ సైట్‌లో ఆదివారం వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు గత నెల 14వ తేదీన ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్‌కు వినతి పత్రం అందజేయగా, ఆయన ఆదేశాల మేరకు అడిషనల్ మేనేజర్ కోలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ పనులు పూర్తి చేశారు. ఏర్పాటు చేసిన వీధి దీపాలను సర్పంచ్ పరిశీలించి, కాలనీ ప్రజలకు రాత్రి సమయంలో భద్రత మరియు సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ, బత్తుల రాజమణి రమేష్, అల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం ..

**- జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5( ప్రజాజ్యోతి )**

వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధాని గా దేశానికి 30 ఏళ్లు సేవలందించిన జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేడిపల్లి సత్యం మాట్లాడారు. మహనీయుల మాదిరి మనం కూడా ఉన్నతంగా ఆలోచించి గొప్ప పనులు చేయాలని సూచించారు. ఇండో పాక్ యుద్ధ సమయంలో దేశాన్ని కరువు నుంచి కాపాడిన మహనీయుడని జగ్జీవన్ రాము ను కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన లోనూ జగ్జీవన్ రామ్ కుమార్తె అప్పటి లోక్ సభ స్పీకర్ కీలక పాత్ర పోషించి బిల్లు పాస్ చేయించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. దళితులకు ఇందిరమ్మ ఇల్లు, అసైన్డ్ భూములు ఇచ్చినట్లు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలో ఎస్సీ వర్గీకరణ జరిగిందని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించడంతో నేడు అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు.మీ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించి అండగా ఉంటామని భరోసానిచ్చారు.



దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలు వెలకట్టలేనివని.. ఆ మహనీయుడు స్ఫూర్తితో ముందుకు సాగుదామని పేర్కొన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ న్యాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి 30 ఏళ్లు సేవలందించిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సమానత్వం కోసం ఎంతో కృషి చేశాడని వివరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, పరిహారం అందించే విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే దేశ అభివృద్ధి కోసం మనం చేసే వృత్తిలో బలహీన వర్గాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురు, సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న పలువురికి ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల (రెవెన్యూ) కలెక్టర్ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల పోటీలకు ఎంపిక

**పత్తిపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రజ్వల్**



**ధర్మారం, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి న్యూస్):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఎదుల్ల ప్రజ్వల్ ఇటీవల ధర్మారం మండలంలో జరిగిన క్రీడా పోటీలలో ఎంపికై, పెద్దపల్లి జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పాఠశాల ఎంపిక పోటీలో తొమ్మిది రకాల ఈవెంట్స్ లో ప్రతిభ కనబరచి విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సురేష్ శనివారం ప్రకటించారు.ఈ నెల చివర్లో రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ లో జరిగే పోటీల్లో ప్రజ్వల్ పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు.తమ పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి వెళ్తున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్



**గంగాధర ఏప్రిల్ 05: (ప్రజా జ్యోతి)**

సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్రామ్ అని ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కొనియాడారు. గంగాధర మండల కేంద్రంలోని బ్లాక్ ప్రాంతంలో ఉన్న జగ్జీవన్రామ్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, బడుగు వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్రామ్ చేసిన కృషి మరువలేనిదని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషి చేసిన సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్: సర్పంచ్ శంకరయ్య



**గంగాధర ఏప్రిల్ 05:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ శంకరయ్య బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషి చేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధ్యవ బహదూర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం



మాజీ జెడ్పిటిసి .సర్పంచ్. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మల్యాల గ్రామంలో గల .చర్చిలో ఏర్పాటుచేసిన. కుట్టు మిషన్ కేంద్రాన్ని .మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. సర్పంచ్ బూసి సదాశివరెడ్డిలు. ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. పాస్టర్ జాన్ ప్రసాద్. జీసస్ .నిక్సేస్. సేవకురాలు. మౌన తేజ. శిక్షకురాలు. సరిగోమ్ముల. స్వరూప. తదితరులు పాల్గొన్నారు.వీరిని పాట రాజేందర్. పుల్లూరి కిషన్లు. అభినందించారు.

## జమ్మికుంట లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్05 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట గాంధీ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, ప్రతిభావంతుడైన రాజకీయవేత్త అని కొనియాడారు. బీహార్ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల నుంచి ఎదిగి "బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన ఆయన భారత పార్లమెంటులో సుమారు 40 సంవత్సరాల పాటు సేవలందించి, పలు కీలక కేంద్ర మంత్రిత్వ శాఖలను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.. 1935లో అంటరాని వర్గాల సమానత్వం కోసం "ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్" సంస్థ స్థాపనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై, గ్రామీణ కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని సంకల్పిస్తూ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, ఇల్లందకుంట ఘండల్ ప్రెసిడెంట్ పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చందరాజు, ఒగ్గు రమేష్, కుతాడి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, బొనగాని వీరన్న, యండి సలీం, యువజన నాయకులు మహేశ్, పోతుల శ్రీనివాస్, సలీం, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుని అడుగుజాడల్లో నడుద్దాం, సమానత్వాన్ని సాధిద్దాం: సర్పంచ్ బాబా లక్ష్మి

**గంగాధర ఏప్రిల్ 05:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం నారాయణపుర్ గ్రామంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ...మహనీయుని అడుగుజాడల్లో నడుద్దాం, సమానత్వాన్ని సాధిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దీకొండ మధు, పాలకవర్గం సభ్యులు చిలుముల రాజయ్య , రామడుగు మాధవి, మేకల మల్లేశ్వరి, గుర్రం రమేష్, మరి ఓదెలు, గ్రామ పెద్దలు అధికారులు పాల్గొన్నారు



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**ధర్మారం,ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 7 మందిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకుని దాడి నిర్వహించారు.ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 7 మందిని పట్టుకుని వారి వద్ద నుండి రూ.3,050 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ దాడిలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తీసుకున్న అప్పు చెల్లించాలని బాధితురాలి ధర్నా

-భార్యాభర్తపై పోలీసులకు ఫిర్యాదు



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్05 ప్రజా జ్యోతి;** అవసరాల నిమిత్తం తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమన్నందుకు తనపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలు ఒద్దం స్వరూప అప్పు తీసుకున్న వారి ఇంటిముందు ఆదివారం ధర్నా చేపట్టింది. వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి శాంతినగరుకు చెందిన భార్యాభర్త తోడేటి సంధ్య బాపు తనవద్ద నుండి రెండేళ్ళక్రితం రూ.43లక్షలు తీసుకొని రూ.20లక్షలు చెల్లించారని, మిగతా డబ్బులు అడిగితే ధూషిస్తున్నారని ఆరోపించింది. రియల్ ఎస్టేట్, బంగారం స్కీం పేరుతో తనను మోసగించారని పేర్కొంటు పెద్దపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేసి డబ్బులు ఇప్పించాలని పోలీసులను స్వరూప వేడుకున్నది.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి మేకల రోజా రాణి విజయ్, వార్డు సభ్యుడు కొంకటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొంకటి లింగమూర్తి, పాల కొమురయ్య, కాంపల్లి నరసయ్య, కాంపల్లి శంకర్, పుల్లూరు స్వామి, కాంపల్లి మొగిలి, కొంకటి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ మియా వాగులో క్షుద్ర పూజలు. పోలీసుల అదుపులో పలువురు

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ సమీపంలో గల. హుస్సేన్య వాగులో. క్షుద్ర పూజలు ఆదివారం రోజున పట్టపగలు చేస్తున్నార నే.సమాచారంతో అక్కడికి వెల్లి .అప్పన్న పేటకు చెందినమోటం .సమ్మయ్య. అదే గ్రామానికి చెందిన రేపెల్లి సంప తీ. లను.పట్టు కొని. వారిని విచారించగా. చేసింది ఒప్పుకున్నారు. వీరిని అదుపులోకి తీసుకొని ..కేసు నమోదు చేసి .దర్యాప్తు చేస్తున్నట్లు .పోలీసులు తెలిపారు.

## జగిత్యాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్5(ప్రజాజ్యోతి):** భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక మంచినీళ్ల బావి చౌరస్తా వద్ద ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ గారు దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్పందన, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,



కౌన్సిలర్లు బడుగు పద్మ, బొల్లరపు స్వప్న, దుమాల రాజ్ కుమార్, ఆయుబ్ ఖాన్, కూతురు శేఖర్,జిల్లా కన్వీనర్ ఎర్ర రమేష్, ప్రముఖ నాయకులు ఏనుగంటి రాజేశం, ఓరుగంటి చంద్రశేఖర్, దాసరి సతీష్ కుమార్, మద్దెల నారాయణ, కంటే అంజయ్య, చిత్తారి ప్రభాకర్, కడమండ కమలాకర్, బాలే శంకర్, బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**జగిత్యాల ప్రతినిధి,ఏప్రిల్5(ప్రజాజ్యోతి):** పసుపు పంటకు అంతర్జాతీయంగా మంచి ధర లభిస్తుంటే చూసి ఓర్వలేక, రైతుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పసుపు రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ బోగ శ్రావణి డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..ప్రస్తుతం పసుపు క్వింటాల్‌కు రూ. 12,000/- పలుకుతుంటే రైతన్నలు సంతోషంగా ఉన్నారని, కానీ ఎమ్మెల్యే మాత్రం



"రైతులందరూ అమ్ముకుంటే ధర రూ. 6,000/- కి పడిపోతుంది" అని శాపనార్థాలు పెట్టడం విచారకరమన్నారు. ప్రభుత్వంతో సన్నిహితంగా ఉన్నానని చెప్పుకునే ఎమ్మెల్యే, రైతులకు దిశానిర్దేశం చేయాల్సింది పోయి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వానికి వ్యవసాయ విధానం ఉందా?

**ఏ కాలంలో ఏ పంట వేయాలి?**

ఎక్కడ విక్రయించాలి? పెట్టుబడి ఎంత? లాభం ఎంత?అనే విషయాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందా లేదా అని ఆమె ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన వ్యవసాయ విధానం లేకపోవడం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.దశాబ్దాల కాలంగా పసుపు రైతులు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి, ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిజామాబాద్ కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు."గతంలో దళారులు పసుపు ధరను నిర్ణయించి రైతులను దోచుకునేవారు. కానీ పసుపు బోర్డు ఏర్పాటుతో అంతర్జాతీయ మార్కెటింగ్ నెట్వర్క్ ఏర్పడింది. శాస్త్రీయ పద్ధతులు, స్థిరమైన ధరల ద్వారా బోర్డు నిరంతరం రైతుల శ్రేయస్సు కోసమే అన్నారు,

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**బుగ్గారం, ఏప్రిల్ 5 ( ప్రజాజ్యోతి ):** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆదివారం బుగ్గారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ నక్క రాజవ్వ--రాజయ్య, ఉప సర్పంచ్ జంగా లావణ్య--శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, దళితుల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.అలాగే, ఆయన రాజకీయ జీవితంలో చేపట్టిన సంస్కరణలు, ప్రజల అభ్యున్నతికి చేసిన కృషి నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి



ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీస్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అక్బర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఎండపల్లి, ఏప్రిల్ 05, ప్రజా జ్యోతి** అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రాం అని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం ఎండపల్లి



మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు జగ్జీవన్ రాం ,మహాత్మా జ్యోతి బాపూలే అంబేద్కర్ ,జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన దేశానికి చేసిన సేవలు మర్చిపోలేనివన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,,అభిమానులు పాల్గొన్నారు,

## బెరాకా చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**కొడిమ్యాల, ఏప్రిల్ 05,(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని బెరాకా చర్చిలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని, కీర్తనలు పాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.యేసుక్రీస్తు పునరుత్థానం గురించి పాస్టర్ ఏలీయా ప్రత్యేక సందేశాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో యువకులు, విశ్వాసులు పాల్గొన్నారు.